# RAF SECTOR

## NEWS CLIP

## 26/03/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Andhra Jyoti (Kadapa,AP)**

## పోలీసుల తనిఖీలు

మైలవరం, మార్చి 25: తాడిపత్రి-జమ్మలమడుగు బైపాస్‌రోడ్డులో కర్మలవారిపల్లె వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. జమ్మలమడుగులో టీడీపీ, వైకాపా, పలువురు అభ్యర్థులు నామినేషన్ వేస్తున్నందున పట్టణంలోకి గ్రామ నాయకులు, కార్యకర్తలు రాకుండా బందోబస్తు నిర్వహించారు. పలు వాహనాలను ఎస్ఐ శివశంకర్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు.



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



బందోబస్తు పర్యవేక్షిస్తున్న డీఎస్పీ కోలాక్రిష్ణన్

## ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు



ఆర్డీఓ కార్యాలయం వద్ద మోహరించిన పోలీసు బలగాలు

జమ్మలమడుగు , మార్చి 25 ( ప్రభ న్యూస్ ): రాబోయే సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా డీఎస్పీ కోలా క్రిష్ణన్ గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. నామినేషన్లు వేయడానికి అభ్యర్థులు చేరుకొనే ఆర్డీఓ కార్యాలయం వద్ద రెండంచల పద్ధతిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ర్యాలీలు, సభలు నిర్వహించకుండా ముందస్తు సూచనలు చేశారు. దీంతో పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. గట్టి పోలీసు బందోబస్తు మధ్య ప్రధాన పార్టీల అభ్యర్థులైన టీడీపీ తరపున పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, వైసిపి పార్టీ తరపున డా.సుధీర్ రెడ్డి, బిజెపి తరపున రామక్రిష్ణ ప్రజా శాంతి పార్టీ తరపున సుధీర్ రెడ్డితో పాటు 34 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

**Andhra Jyoti (Kadapa,AP)**

# శాంతిభద్రతల దృష్ట్యా ప్రత్యేక బందోబస్తు



జమ్మలమడుగులో చేపడుతున్న పోలీసు భద్రత

జమ్మలమడుగు రూరల్, మార్చి 25: నామినేషన్ల చివరి రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ కోలా కృష్ణన్ ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచే పలు చోట్ల నామినేషన్లను పురస్కరించుకుని తాడిపత్రిరోడ్డు, పాత బస్టాండు, సంజాముల మోటు, పెద్దపసుపుల మోటు, ముద్దనూరు రోడ్డు, ఆర్టీసీ బస్టాండు, పాత కూరగాయల మార్కెట్ వీధి తదితర చోట్ల పోలీసు, వజ్ర వాహన సిబ్బంది బందోబస్తు చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు వైసీపీ జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి సహా మరికొందరు నామినేషన్లు వేశారు. మధ్యాహ్నాం ఒకటిన్నర గంటలకు జమ్మలమడుగు టీడీపీ అభ్యర్థి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. వారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోదండరామిరెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేశారు. రామసుబ్బారెడ్డి వెంట మంత్రి ఆదినారాయణరెడ్డి, సీఎం రమేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సురేష్‌నాయుడు, పొన్నపురెడ్డి ఇందిర, యువనాయకుడు పొన్నపురెడ్డి శివారెడ్డి తదితరులు చేరుకున్నారు. జమ్మలమడుగులో ఇరువర్గాల నామినేషన్ కార్యక్రమానికి ర్యాలీలు, సభలకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఒకే రోజు ఇద్దరు ప్రధాన పార్టీ అసెంబ్లీ అభ్యర్థులు నామినేషన్ వేస్తుండడం వలన శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని అనుమతి నిరాకరించినట్లు ఆయన తెలిపారు. దీంతో జమ్మలమడుగులోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్‌కు పోలీసులు అనుమతి ఇచ్చి ఉంటే పెద్ద ఎత్తున జనాలు చేరుకునేవారని ప్రస్తుతం మండుటెండలో ప్రజలు కూడా ఇబ్బంది పడకుండా పోలీసులు తీసుకున్న చర్యలు చాలా మంచిదని అందరికీ మేలు చేశారని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. సీఐలు కత్తి శ్రీనివాసులు, ఉమామహేశ్వరరెడ్డి, జిల్లాలలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# Photos of Deployment/ Fam-Ex Of RAF









**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**